కంపెనీ బస్సు మిస్సయిపోతే సిటీ బస్సులో వెళ్ళక తప్పదు. దానంత నరకం మరోటి లేదు. ఫుట్ బోర్డు దగ్గర బస్సులో ఉన్న వాళ్ళకి రెట్టింపు మనుషు లుంటారు. వెనకాల నిచ్చెన మీద ఒకరిద్దరు. వీలైతే, కండక్టరు కూరుకుంటే టాపుమీదకూడా ఎక్కేయడానికి సిద్ధంగా ఉంటారు జనం.

అతి కష్టం మీద నాకు ఫుట్‌బోర్డు మీద బొటనవేళ్ళు మోపడానికి జాగా దొరికింది. అది చాలు. ఫుట్‌బోర్డు మీద నిలబడ్డా అరన్నైపైనలూ ముట్టచెప్పాల్సిందే.

ఏరాడ పార్కు దగ్గర మరో ఇద్దరు ఎక్కేరు కాదు, వ్రేలాడబడ్డారు. ఎవరూ దిగలేదు. ఆ తరవాత మరో జంక్షను దగ్గర తక్కువ మంది దిగేరు. ఎక్కువ మంది ఎక్కేరు. ఈ దిగడం, ఎక్కడంలో నాకు ప్రమోషన్ వచ్చింది. బస్సులోకి దూరబడ్డాను.

చెప్పడం మరిచాను. మా ఊరి బస్సుల్లో కొన్ని సీట్లు ఆడవాళ్ళకని ప్రత్యేకంగా కేటాయించబడి ఉంటాయి. పైన 'స్త్రీలు' అని కూడా వ్రాసి ఉంటుంది.

ఫుట్‌బోర్డు మీద ఉన్నప్పుడు లోపలికి వెళ్ళడం గురించి ప్రయత్నిస్తాం. లోపలికి వెళ్ళేక కాస్త కూర్చోవడానికి చోటు దొరికితే బాగుండు ననిపిస్తుంది.

బస్సులో ఆడా మగా తేడా లేకుండా పోయింది. డ్రైవరు తన ఇష్టం వచ్చినట్లు సడన్ బ్రేకులు వేసేస్తున్నాడు. కూర్చోవడానికి సీటు దొరకలేదు. దిక్కులు చూస్తున్నాను.

'స్త్రీలు' బోర్డు కనిపించింది. అంటే, ఆ కింద సీట్లో ఆడవాళ్ళు కూర్చోవాలి. కాని, అక్కడ మగవాళ్ళు ఉన్నారు.

పోనీ కూర్చోవడానికి ఆడవాళ్ళు లేరా అంటే ... నిలబడ్డ వాళ్ళలో సగం పైగా వాళ్ళే. అన్యాయం అనిపించింది.

ఆ మగ వెధవల్ని లేపి, ఆడవాళ్ళని కూర్చోమని చెప్పాలనిపించింది. వాళ్ళ సీట్లు వాళ్ళ హక్కు. హక్కులకోసం పోరాడే ఈ ఆడవాళ్ళు బస్సుల్లో సీట్ల కోసం ఎందుకు పోట్లాడరు?

కూర్చుంటే డ్రైవరు వేసే సడన్ బ్రేకుల మజా ఉండదనా? వాళ్ళ ఉద్దేశం నా కర్థం కాలేదు.

మరోసారి నేను ఆడవాళ్ళ సీట్లో కూర్చున్న మగవాళ్ళ వేపు చూశాను. నా చూపు అర్థం చేసుకున్న ఒక మగవాడు పైన 'స్త్రీలు' బోర్డు చూసి లేవబోయేడు. పక్కవాడు కూర్చోమన్నట్లు సంజ్ఞచేశాడు.



-అంగర వెంకట శివప్రసాదరావు

## బాలప్రభ

# ఆకలి

'షా అబీ' అనే రాజుకి తన రాజ్యంలో ఎక్కువ ఆకలితో ఉన్న మనిషిని చూడాలనే విచిత్రమైన కోరిక కలిగింది. విపరీతమైన ఆకలితో ఉన్న వాడు ఎక్కువ రుచికరమైన పదార్థం ఎంత అధికంగా తిన గలడో రాజు చూడదలచి, ఫలానా రోజున తాను అందరి తోనూ కలిసి విందారగించ దలచినట్లు రాజ్యం అంతటా చాటించాడు.

రాజభవనం ఎదుట విశాలమైన మైదానంలో వచ్చిన వారందరికీ విందు భోజనానికి కావలసిన ఏర్పాట్లు పూర్తయి, వడ్డన ప్రారంభమైంది. జనం తండోపతండాలుగా వచ్చారు చూడటానికి. వడ్డన జరిగాక రాజు ఇలా అన్నాడు: "మీ అందరికీ మంచి రుచికరమయిన పదార్థాలతో ఈ విందు ఏర్పాటు చేశాను. ఇక్కడకు వచ్చిన వారిలో చాలాకాలంగా భోజనం లేకుండా, ఎక్కువ ఆకలితో ఉన్న మీతో వారితో నేను కలిసి విందారగించ దలిచాను. మీ అందరి లోనూ నిజంగా ఎక్కువ ఆకలితో ఉన్నవారెవరో ముందుకి రండి."

జనసమూహంలో నుండి ఇద్దరు మాత్రం రాజు దగ్గరకు వచ్చారు. అందులో ఒకడు తల నెరిసిన బలహీనుడైన ముసలివాడూ, రెండవ వాడు యౌవ వనంలో ఉన్న ఒక యువకుడూను.

"నీకు విపరీతమైన ఆకలి ఎలా కలిగింది?" అని రాజు ముసలివాణ్ణి అడిగాడు.

"నేను ముసలివాణ్ణి. నా పిల్లలందరూ చనిపోయారు. కాయకష్టం చేసి చేసి, ఈ విధంగా నా శరీరం క్షీణించిపోయింది. మూడు రోజుల నుండి నాకు తిన డానికి తిండి లేదు" అన్నాడు ముసలివాడు.

"మరి నీవో?" అని అడిగాడు రాజు యువకుని వైపు తిరిగి.

"నాకు చేద్దామంటే పని దొరకటం లేదు. పౌరుషం కలిగిన వాణ్ణి నేను. అడుక్కోవడం అంటే నాకు వచ్చే సిగ్గూ, అభిమానమూను. మూడు రోజుల నుండి నాకూ తిండి లేదు" అన్నాడు యువకుడు.

వీరి ఇద్దరిలో ఎక్కువ ఆకలిలో ఉన్నవారెవరో తేల్చుకుందామని రాజు ఆ ఇద్దరికీ ఒకే కంచంలో భోజన పదార్థాలు కొంచెం కొంచెం మాత్రమే వడ్డన చేస్తూండమని ఆజ్ఞాపించాడు. ముసలివాడూ, యువ కుడూ ఆ కంచంలోనే తీసుకొని తినాలి. ఆకలితో నకనక లాడిపోతున్న ఆ ఇద్దరూ పదార్థాలు కంచంలో వడ్డిం చడం తడవుగా తీసుకుని గబగబా పోటీపడి తినేస్తూ మధ్య మధ్య ఒకరి నొకరు చూసుకుంటున్నారు.

అలా కొంతసేపు తిని తిని ఉన్నట్టుండి హఠాత్తుగా ఆ ఇద్దరూ ఒక్క క్షణం తినడం ఆపి ఒకేసారి ఏడుపు ప్రారంభించారు.

"ఎందుకు ఏడుస్తున్నారు?" అని అడిగాడు రాజు ఆశ్చర్యంతో.

"నాకు పళ్ళులేవు నమలడానికి. నేను నెమ్మదిగా నాలుకతో పదార్థాలు చప్పరిస్తూంటే, ఈ కుర్రాడు నాకు మిగల్చకుండా తినేస్తున్నాడు. అందుకు ఏడుపొచ్చి ఏడ్చాను" అన్నాడు ముసలాడు.

"అయితే, నువ్వెందుకు ఏడుస్తున్నావు?" అని అడిగాడు రాజు యువకుణ్ణి.

"ప్రభూ! ఈ ముసలాడు అబద్ధమాడుతున్నాడు. వడ్డించిన పదార్థాలు నేను నెమ్మదిగా పళ్ళతో నమిలి తింటూంటే, ఈ ముసలాడు వడ్డించినంతా నమల కుండానే మింగేస్తూంటే ఏడుపొచ్చి ఏడ్చాను" అన్నాడు యువకుడు.

(జార్జియా జానపద కథల నుంచి).

# 'కనక్ ప్రవాసి'

# దైవ నిర్ణయం

వెనకటి రోజుల్లో మన తాత ముత్తాతలకి తా మెప్పుడు చనిపోయేదీ ముందే తెలిసేదని ముసలివాళ్ళు ఇప్పటికీ చెబుతుంటారు.

ఒకప్పుడు ఒక రైతుకు తన చావు త్వరలో రానున్నదని ముందే తెలుసు. తెలియడంచేత అతను అంతకుముందు బ్రతుకులోనే పొలంలో నాట్లువేశాడు. తన పొలం చుట్టూ గట్టి కంచె వేయడానికి బదులుగా మొక్కలు వేశాడు.

భూమిమీద ప్రజలు ఏ విధంగా బ్రతుకుతున్నారో చూచిరమ్మని దేవుడు ఒక దేవదూతను పంపాడు. ఆ దేవదూత భూలోకంలోని మన రైతు దగ్గరకు వచ్చి, "ఏం చేస్తున్నావు?" అని పలకరించగా రైతు తన విషయం చెప్పాడు.

"ఇప్పుడు వేసిన మొక్కలకంటే, మంచి 'కంచె' వెయ్యలేక పోయావా నీ పొలం చుట్టూ? ఈ మొక్కలు ఎక్కువకాలం ఉండవుకదా?" అని తన సందేహం వెలిబుచ్చాడు దేవదూత.

"ఈ వేసిన మొక్కలు (కంచె) చాలు. పంట చేతి కొచ్చేవరకూ బాగుంటే చాలు. తరవాత ఏమైపోయినా నాకు బాధ లేదు. నేను 'హరీ' అన్నాక (పోయాక) నా పిల్లలూ, మనవలూ, మునిమనవలూ వాళ్ళు వేసే పంటకీ, పొలానికి ఎటువంటి కంచె వేసుకోవాలో వాళ్ళే చూసుకుంటారు. నే నెలాగూ ఈ శిశిరంలో కన్ను మూసేవాణ్ణే కదా" అన్నాడు రైతు.

దేవదూత భూలోకం నుంచి తిరిగి వచ్చి భగవంతు నితో జరిగిందంతా చెప్పాడు. నాటినుంచీ మనుష్యు లకు తాము చనిపోయే రోజు ఏదో ముందుగా తెలియ కుండా పోయిందట!

(ఐర్లెండ్ జానపద కథల నుంచి)

'ఆడవాళ్ళ సీటు.' మెల్లగా అన్నాడు మొగవాడు.

'వాళ్ళేం డబ్బిచ్చి కొనుక్కోలేదు!' విసురుగా అన్నాడు పక్కవాడు.

ఇబ్బందిగా మొహంపెట్టి నా వేపు చూశాడు మొగవాడు. నేను వాడి కళ్ళలోకి తీక్షణంగా చూశాను. హడిలిపోయి లేవబోయాడు.

పక్కవాడు మొగవాణ్ణి లేవనియ్యలేదు. పైగా "వాళ్ళు మన సీట్లో కూర్చుంటే లేవరుగానీ, మనం వాళ్ళ సీట్లో కూర్చో వటం తప్పా?" అని ఈ మారు గట్టిగానే అన్నాడు.

నాకు పక్కవాడి మీద చెప్పలేనంత కోపం వచ్చింది. మరో రెండు స్టాపులు దాటింది బస్సు. చేతులు పీకుతున్నాయి. సీటు దొరికితే బాగుండును. పక్కవాడి సిద్ధాంతం మంచిదే అనిపించింది.

మొగవాడు లేచే ప్రయత్నంలో ఉన్నాడు. అంటే, వాడి స్టాపు దగ్గర పడిందన్న మాట. వాడు లేవగానే నే పక్కడ కూర్చోవడానికి రెడీగా ఉన్నాను. స్టాపు దగ్గరపడింది. మొగవాడు లేచాడు. నేను వెంటనే కూర్చున్నాను. గర్వంగా పక్కవాడి వేపు చూశాను.

వాడు నావేపు ఒకసారి చూసి కిటికీ వేపు తల తిప్పేసుకున్నాడు. ఊపిరి పీల్చు కున్నాను. అంత త్వరగా సీటు దొరుకు తుం దనుకోలేదు.

కిటికీ పక్కసీటైతే బాగుండును. ఇది మరో కోరిక. పక్కవాడు వాడి స్టాపు వస్తేగాని లేవడు. మరో స్టాపు దాటింది బస్సు.

అర్భకపు పిల్లని ఎత్తుకుని ఒకామె బస్సెక్కింది. అంత చంటి పిల్లని తీసు కుని ఈ బస్సులో ప్రయాణం చేయక పోతేనేం?

పక్కవాడు లేస్తున్నాడు. బహుశా వాడి స్టాపు వచ్చి ఉంటుంది. కిటికీ పక్క సీటు కొట్టేయవచ్చు.

'ఆడకూతురు పిల్లనెత్తుకుని అలా నిలబడితే కూర్చుంటావేం — లే లే... ఇది ఆడవాళ్ళ సీటు' అని ఎవరోకాదు, పక్కవాడే అన్నాడు.

వెధవని తన్నాలనిపించింది. ఇందాకా మొగవాడు లేవబోతే 'వాళ్ళేం డబ్బిచ్చి కొన్నారా?' అని అడిగిన వెధవ, ఇప్పుడు నన్ను లెమ్మంటున్నాడు.

బస్సులో మనుషులంతా నా వేపు నేనేదో తప్పుచేసినట్టుగా చూస్తున్నారు. ఆవిడ నా వేపు ఆదోలా చూసింది. బస్సు జోరుగా వెళ్ళిపోతూంది.

పక్కవాడు లేచిపోయాడు. ఇక నేను లేవకపోతే నలుగురూ పట్టుకుని ఉన్ను తారు. జాలిగా కిటికీ సీటు వేపు చూసి లేచి నిలబడ్డాను. ఆవిడ, మరో ఆవిడ కూర్చున్నారు. బంగారంలాంటి సీటు పోయింది.

పోనీలే ... ఇప్పటికేనా బుద్ధొచ్చి లేచి నిలబడ్డాను. వాడు ముందుకు నడ వడం మొదలెట్టాడు. ఎందుకో అర్థం కాలేదు. ఆత్రతగా అటువేపే చూశాను.

స్టాపొచ్చింది. పక్కవాడు దిగి పోయాడు. అమ్మ వెధవా! ఇందుకా అంత త్యాగం చేశావు! మనసులో వాణ్ణి తిట్టుకుని కసిగా వాడివేపు చూశాను. వాడు నా వేపు చూసి నవ్విన ట్లనిపిం చింది. బస్సు బయలుదేరింది. ★